ప్రజాశక్తి
గురువారం 11 జులై 2024



పాఠశాల భవనాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలోని బొడ్డగొంది గ్రామంలో మండల వైస్ ఎంపిపి1 పాటుబోయి సత్యనారాయణ బుధవారం పర్యటించారు. ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్న రేకుల షెడ్డును పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రేకుల షెడ్డులో విద్య బోధనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో రేకుల గుండా నీరు చేరుతుందన్నారు. ఈ పాఠశాలలో బొడ్డగొంది, చెరువు వీధి, మంచం రాయి, కొత్తూరు గ్రామాల చిన్నారులు చదువుతున్నారన్నారు. ఇప్పటికైనా ఐటిడిఏ పీవో, జిల్లా కలెక్టర్లు స్పందించి అర్ధాంతరంగా నిలిచిన పాఠశాల భవన నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



పాఠాలు బోధిస్తున్న వైస్ ఎంపిపి

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

-కనీస వేతనాలు అమలు చేయాలి -కార్మిక సంఘాల ఆధ్వర్యాన వెల్లువెత్తిన నిరసనలు



పాడేరులో నినాదాలు చేస్తున్న చిన్నయ్య పడాల్, నాయకులు

ప్రజాశక్తి-పాడేరు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటంతోనే అడ్డుకోగలమని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం పాడేరు జిల్లా కేంద్రంలో ఐటిడిఎ ఎదురుగా కార్మిక సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాసేందుకు లేబర్ కోడ్స్ అమలు చేస్తుందని, ఈ ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా ప్రావిడెంట్ ఫండ్ చట్టంలో పెన్షన్‌ను తగ్గించి కార్మికులకు అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలతో రైల్వే రంగంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, విమానాశ్రయాలకు భద్రత లేకుండా పోతుందన్నారు. ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతన్నకు స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.సుందర్రావు, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఇంద్ర, ఆశ, సిహెచ్‌డబ్ల్యుల యూనియన్ జిల్లా నాయకులు దాసమ్మ, పార్వతమ్మ కొండమ్మ, రాజి, లక్ష్మి పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.26,000, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి జె.భగత్ రామ్ ఆధ్వర్యంలో కార్మికులు తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడారు. కార్మికులు, ఉద్యోగుల పట్ల తీవ్ర వ్యతిరేకంగా వ్యవహరించి సమస్యలు పట్టించుకోక పోవడంతోనే వైసిపి ఘోరమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అది గమనించి రాబోయే రోజుల్లో కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేకపోతే భవిష్యత్‌లో వైసిపికి పట్టిన గతే తప్పదని హెచ్చరించారు. కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతోనే బిజెపికి కేంద్రంలో భారీ ఎదురు దెబ్బ తగిలిందని, ఈ విషయాన్ని గమనించాలన్నారు. అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, ఐకెపి రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో భారీ ఎత్తున కార్మికులతో పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం, జీసిసి సోప్, ఐకెపి వివోఏలు, ఆశ, భవన నిర్మాణ కార్మికులు, ఐటీడీఏ కార్మిక నాయకులు రాజ్ కుమార్, రాజు, వెంకటలక్ష్మి, వరహాలమ్మ, దామోదర్, చిన్న ఆనంద్ పాల్గొన్నారు.



రంపచోడవరంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్



అరకులోయలో వినతిపత్రాన్ని ఇస్తున్న ఉమామహేశ్వరరావు, కార్మికులు

రంపచోడవరం: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని కోరుతూ సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రంపచోడవరం ఐటిడిఏ ముందు కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ ఏవోకు సమర్పించారు. కార్యక్రమంలో పలు రంగాల నాయకులు రమణమ్మ, రామలక్ష్మి, రామకృష్ణ, చెల్లాయమ్మ, సింగారమ్మ, సత్యవేణి, వెంకటలక్ష్మి, పోచమ్మ, రాధా, అన్నపూర్ణ, మంగయమ్మ, ఆనందకుమారి, చిట్టెమ్మ, పుష్ప, దేవి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అనుదీప్ కుమార్

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మారేడుమిల్లి

వనవాసీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గొర్లె అనుదీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ మారేడుమిల్లి గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుదీప్ కుమార్ మాట్లాడుతూ పట్టణాలలో కాకుండా ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో కూడా ప్లాస్టిక్ విపరీతంగా పెరిగి పోయిందన్నారు. పర్యాటక ప్రాంతం కావడంతో టూరిస్టులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ బాటిల్స్, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ పడేస్తున్నారని, వీటి వలన అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని చెప్పారు. మాజీ ఎంపీటీసీ గొర్లె అనీల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సిపిఎం మండల నాయకులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి మాట్లాడుతూ టూరిజం వల్ల ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని, చెత్త చెదారం, ప్లాస్టిక్ అంతా ఒక దగ్గర డంపింగ్ చేసి పంచాయతీ, స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్లాస్టిక్‌ని నివారించవచ్చని చెప్పారు. ప్లాస్టిక్ వలన జంతువులు చనిపోతున్నాయని, ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్ లక్కొండ సతీష్ కుమార్, యూత్ సభ్యులు కుండ్ల రామి రెడ్డి, కత్తుల భూమి రెడ్డి, కోర చిట్టిబాబు, బోరగా సుదర్శన్, కత్తుల రమణ రెడ్డి, గొర్లె శివ రామ్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎపి జెన్కో ఇన్‌ఛార్జి ఎస్ఇగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -సీలేరు

ఎపి జెన్కో సీలేరు కాంప్లెక్స్ ఇన్‌ఛార్జి ఎస్ఇ సివిల్‌గా చంద్రశేఖర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఇ సివిల్‌గా విధులు పని చేసిన కెకెవి.ప్రశాంత్ కుమార్‌ను విజయవాడ విద్యుత్ సౌధ హెడ్ క్వార్టర్‌కు ఏపీ జెన్కో ఉన్నతాధికారులు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో రామభద్రరావును జెన్కో అధికారులు నియమించారు. అయితే రామభద్రరావు విధుల్లో చేరడంలో జాప్యం కావడంతో ఆయన స్థానంలో సీలేరు పంపు స్టోరేజీ ఎస్ఇ చంద్రశేఖర్ రెడ్డిని ఇన్‌ఛార్జి ఎస్ఇ సివిల్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సీలేరు ఎస్ఈ కార్యాలయంలో చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

ఎస్ఇగా చిన్నకామేశ్వరరావు...

సీలేరు : సీలేరు కాంప్లెక్స్ ఏపీ జెన్కో ఓ అండ్ డ్యామ్ మోతుగూడెం ఎస్ఇగా ద్రోణపరాజు చిన్నకామేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఓ అండ్ డ్యామ్ ఎస్ఇ పని చేసిన ఎస్ఎస్ మీరాను ఆర్‌టిపికి బదిలీ చేసిన విషయం విధితమే. ఆర్టిపిపిలో ఈఈగా విధులు నిర్వహిస్తున్న ద్రోణపరాజు చిన్నకామేశ్వరరావును ఉద్యోగోన్నతి కల్పిస్తూ సీలేరు కాంప్లెక్స్ ఓ అండ్ డ్యామ్ ఎస్ఇగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఈఈ బాలకృష్ణ, ఇతర ఇంజనీర్లు శుభాకాంక్షలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కామేశ్వరరావు

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి కృషి

డిగ్రీ కాలేజి ప్రధానాచార్యురాలు విజయభారతి



ప్రజాశక్తి - చింతపల్లి : విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సువిశాలమైన స్థలం ఉందన్నారు. ఈ ప్రాంతంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులను విద్యతో పాటు ఇతర రంగాలపై ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. కళాశాల అభివృద్ధిలో అధ్యాపకులతో పాటు విద్యార్థిని విద్యార్థులు భాగస్వాములవుతున్నారని తెలిపారు. శ్రమదానంతో సైకిల్ స్టాండ్ ఏర్పాటు, గార్డెన్ నిర్వహణ తదితర పనులతో పాటు కళాశాల పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

- జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి: రోడ్డు పనుల పేరుతో కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడిన ట్రైబుల్ వెల్ఫేర్ సంబదిత ఎఇ, ఇఇపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జెడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్ల నిర్మాణాలకు అప్పటి ప్రభుత్వం కోట్లాది రుపాయల నిధులు మంజూరు చేయగా తూతూ మాత్రంగా పనులు చేపట్టి కోల్లాది రూపాయలు స్వాహాకు పాల్పడ్డారని విమర్శించారు. అనంతగిరి, బొర్ర ఆర్‌ండిబి రోడ్డు నుండి పూలగుడకు రూ 50 లక్షల నిదులు, పెద్దకోట పంచాయతీ పెదకొట నుండి బుడ్డిగరువుకు 50 లక్షలతో పాటు కివర్ల, పిన్నకొట, అనంతగిరి పంచాయతీ పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ తూతూతుమాత్రంగా పనులు చేపట్టి తప్పుడు రికార్డులు సృష్టించి 2 కోట్ల 50 లక్షల పైగా నిధుల స్వాహాకు పాల్పడ్డారన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొనే వరకు ఊరుకోనేది లేదని ఆయన తెలిపారు.

నేటి నుంచి టెన్త్ విద్యార్థులకు శిక్షణా తరగతులు

-ఐటిడిఎ పిఒ అభిషేక్

ప్రజాశక్తి -పాడేరు : పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 11వ తేదీ నుండి సూపర్ ఫిఫ్టీ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు సూపర్ 50ని సద్వినియోగం చేసుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. బుధవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి సూపర్ 50 లో 32 మంది బాలికలలో 22 మంది కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సులో సీట్లు సాధించారని చెప్పారు. 20 మంది బాలురులో 15 మంది స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ల ప్రవేశం పొందారని చెప్పారు. కాలేజీ ఆఫ్ ఎక్సెన్స్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఐఐటి, నీట్ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తారని చెప్పారు. ప్రతి నెల ఆశ్రమ పాఠశాలలో సంకల్పం, విద్య, వినోదం వికాసం పేరిట విద్యార్థులకు వారం వారం వివిధ అంశాలలో డిబేట్, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని చెప్పారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలోనూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు ఐటిడిఎ స్థాయిలోనూ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలో ప్రతివారం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే సినిమాలను ప్రదర్శిస్తామని చెప్పారు. గుత్తుల పుట్టు బాలికల ఆశ్రమ పాఠశాలలో 29 మంది బాలికలకు, దిగుమోదా పుట్టు బాలుర ఆశ్రమ పాఠశాలలో 21 మంది బాలురకు సూపర్ 50 కోచింగ్ అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఏటిడబ్ల్యూఓ ఎల్.రజిని, 11 మండలాల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గోతులను పూడ్చాలి

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: అరకు సంతబయలు, యండపలివలస ప్రధాన రహదారి మధ్యలో బ్రిడ్జి వద్ద గోతులను మరమ్మత్తు చేయాలని సిపిఎం మండల నాయకుడు పి.సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, అరకు పాడేరు ప్రధాన రోడ్డులో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రయాణం చేస్తుంటారని, గోతులు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అరకు పర్యాటక ప్రాంతం కావడంతో నిత్యం టూరిస్టులు సందర్శిస్తున్నారనారు. ఇదే ప్రాంతంలోని అనేక సార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె మోహనరావు, నీలకంఠం పాల్గొన్నారు.



గోతిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

గిరిజన రైతుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని గిరిజన రైతులను అభివృద్ధి పర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పిలుపునిచ్చారు. స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బుధవారం ఆయన నెదర్లాండ్ రెడిస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో గిరిజన ప్రాంతంలో గ్రామీణ వికాస కేంద్రం ద్వారా పత్తి పంటలను అభివృద్ధి చేయడంపై సమావేశం నిర్వహించారు. ముందుగా నెదర్లాండ్ రెడిస్ ప్రతినిధుల ఈ ప్రాంతంలో ఆర్గానిక్ కాటన్ ప్రస్తుతం 4 వేల ఎకరాలలో సాగు చేయడానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో పదివేల ఎకరాలలో పత్తి పంట సాగు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. స్వీట్ ఆరెంజ్ మొక్కలు, పత్తి జీన్నింగ్ కొరకు మిషనరీ ఏర్పాటు, పసుపు, జీడిపప్పు మార్కెటింగ్ కొరకు నెదర్లాండ్ బృందం ప్రాజెక్ట్ అధికారితో చర్చించారు. తమ సంస్థ ద్వారా గిరిజన రైతులకు శిక్షణ ఇచ్చి తద్వారా పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ లింకేజీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఐటీడీఏ ద్వారా దబ్బ, నిమ్మ, కొబ్బరి, జాఫర్, మామిడి, మునగ, బత్తాయి, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేసి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సంరక్షణ కొరకు కూలీ డబ్బులు కూడా చెల్లించడం జరుగుతుందని నెదర్ ల్యాండ్ బృందానికి ఐటిడిఎ పిఒ వివరించారు. ఈ ప్రాంతంలో జీడి మామిడి పంటల సాగు ఎక్కువగా ఉందన్నారు. మారేడుమిల్లి, వై.రావరం మండలాల్లో గిరిజనులు జాఫ్రా సాగు చేస్తున్నారని పిఒ చెప్పారు. ఐటిడిఎ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలు కావాలో ప్రతిపాదనలు సమర్పించాలని ప్రతినిధుల బృందానికి పిఒ తెలియజేశారు. కార్యక్రమంలో విలియం, లూడ్, యోమి, యోస్ట్ అనిల్ కుమార్, మీనాల్, రోనాల్డ్, విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెదర్లాండ్‌కి చెందిన రెడిస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ఉచిత ఇసుక సొంతింటి కల నెరవేరడానికి దోహదం

ప్రజాశక్తి-రంపచోడవరం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ఎంతో దోహదం చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఉచిత ఇసుక విధానం అమలు నేపథ్యంలో బుధవారం రంపచోడవరంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి అంబేద్కర్ సెంటర్, ఐటీడీఏ పిఎంఆర్‌సి మీదుగా పందిరిమామడి వరకు సాగింది. అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపే నెరవేర్చాలని తెలిపారు. సామాన్యుల ఇంటి వద్దకే ఇసుకను పారదర్శకంగా అందించనున్నట్లు చెప్పారు. పర్యావరణానికి హాని కలగకుండా అధికారుల పర్యవేక్షణ కూడా ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా చేతుల్లోకి వెళ్లడంతో సామాన్యులు ఇల్లు కట్టుకోవాలంటే భారమైందని పేర్కొన్నారు. ఇసుక మాఫియా కోట్ల రూపాయలు దోచుకుందన్నారు. భవన నిర్మాణం రంగాన్ని పూర్తిగా నాశనం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు చిన్నబాబు రమేష్, తెలుగు యువత రంపచోడవరం నియోజకవర్గం అధ్యక్షులు మఠం విజయ్‌భాస్కర్, 11 మండలాల టిడిపి అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



ఇసుక ట్రాక్టర్ల ర్యాలీని జెండాఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీషా దేవి

రేవళ్లులో పాఠశాల ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి-కొయ్యూరు

మండలంలోని రేవళ్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి.ప్రసాద్, సర్పంచ్ వెంకటలక్ష్మ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు పాడేరు పర్యటనలో ఉన్న మంత్రిని వారు కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న లూథరన్ ఎయిడెడ్ పాఠశాల కొన్ని సంవత్సరాల నుంచి మూసివేశారని తెలిపారు. రేవళ్లు గ్రామంలో సుమారు 250 మంది వరకు ప్రాథమిక విద్యాభ్యాస స్థాయి విద్యార్థులు ఉన్నారని, ప్రాథమిక పాఠశాల లేక వీరంతా విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. కొయ్యూరు, రాజేంద్రపాలెం, కాకరపాడు పాఠశాల్లో చేరిన వారు ప్రతిరోజు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రేవళ్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు.

పలు సమస్యలపై ఐటిడిఎ పిఒకు వినతి

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని వివిధ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలతో పాటు పలు ప్రాంతాల్లో సమస్యలపై బుధవారం చింతూరు ఐటిడిఎలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యకు విఆర్.పురం ఎంపీపీ కారం లక్ష్మి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయంలో కాంపౌండ్ వాల్, నిర్మాణంలో ఉన్న అదనపు తరగతులను వెంటనే పూర్తి చేయాలని, ఉమ్మడివరం నుండి గుర్రంపేట వరకు ఉన్న రోడ్డును, అంతర్గత రోడ్లను నిర్మించాలని కోరారు. దీనికి స్పందించిన ఐటీడీఏ పీవో చైతన్య ఈ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



చింతూరు ఐటిడిఎ పిఒకు సమస్యలను వివరిస్తున్న ఎంపిపి, సర్పంచ్ తదితరులు

కార్మికుల 'కోర్కెల దినోత్సవ' నిరసనలు

డిమాండ్స్ డేను పురస్కరించుకుని పలుచోట్ల సిఐటియు ఆధ్వర్యాన నిరసనలు, ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ ఆందోళనను వ్యక్తంచేసి, పోరాడి సాధించుకున్న చట్టాల పరిరక్షణతోపాటు, హక్కుల పరిరక్షణకు మరోపోరాటానికి సన్నద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.



ముంచంగిపుట్టులో మానవహారం

ప్రజాశక్తి- ముంచింగిపుట్టు:డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ మండపం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు బుధవారం ర్యాలీ చేపట్టారు. నాలుగు రోడ్ల వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఐసిడిఎస్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. సిఐటియు నేత శంకర్రావు మాట్లాడుతూ, కార్మికుల హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనం పెంచుతామన్న హామీని నెరవేర్చి, గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు మావులమ్మ, సత్యవతి, సుజాత, ఈశ్వరి, భవాని, సర్పంచ్ కొర్ర త్రినాద్, సిఐటియు ఉపాధ్యక్షులు పి భీమరాజు, ఎం ఎం శ్రీను, ఉప సర్పంచ్ గణపతి పాల్గొన్నారు.

అనంతగిరి: దేశ వ్యాప్త డిమాండ్స్ డే లో భాగంగా అంగన్వాడీ ,ఐకేపీ, ఆశ వర్కర్లు గిరిజన సంఘం కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మాణిక్యంకు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మొస్య మాట్లాడుతూ, స్కీం వర్కర్ల పై రాజకీయ ఒత్తిళ్లు మానుకోవలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు కళావతి, మంజుల మాట్లాడుతూ, అంగన్వాడీలకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సాగర సుమిత్ర, సరస్వతి, శాంతి, మణి, సంగిత, అరుణ, ఆశ వర్కర్ అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు

పెదబయలు: మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ, కార్మికుల దీర్ఘకాల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఆటో, ముఠా, బిల్డింగ్, ఇతర అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి జిల్లా నాయకులు రాజమ్మ, మంగమ్మ, శాంతి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ రామారావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు జె. సునీల్ కుమార్, మండల కార్యదర్శి కే.సర్భన్న పాల్గొన్నారు...

దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్మికులు ఆందోళన చేపట్టి సమస్యలతో కూడిన వినపత్రాన్ని తహాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు మాట్లాడుతూ, తక్షణమే కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికుల సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే కొండమ్మ, సరస్వతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి :మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సమస్యలపై తహసిల్దార్ రామకృష్ణ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు పాంగి ధనుంజయ్ మాట్లాడుతూ, కార్మిక హక్కుల్ని బిజెపి కాలరాస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, నాయకులు కిల్లో సింహాచలం, రాంబాబు , అంగన్వాడి సంఘం జిల్లా నాయకులు పెంటమ్మ, రాములమ్మ, అక్కమ్మ ,నీలమ్మ, మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం నాయకురాలు లక్ష్మి, జ్యోతి. ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు హైమా పాల్గొన్నారు.



చింతపల్లిలో నినాదాలు చేస్తూ కార్మికుల ర్యాలీ

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విఆర్.పురం : డిమాండ్స్ డే సందర్భంగా మండల కేంద్రం రేఖపల్లిలో సిఐటియు ఆధ్వర్యాన తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన, అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్స్, విఒఎలు వంటి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ విఆర్ఒ వినోద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్వాడీ, మిడ్డేమీల్స్ కార్మికులు పాల్గొన్నారు.

చింతూరు : సిఐటియు ఆధ్వర్యాన చింతూరు యూనియన్ బ్యాంక్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించిన అక్కడ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పలు యూనియన్ల నాయకులు నూక రత్నం, రవ్వ వీరమ్మ, సురేష్, మీనా, ఆయా రంగాల వర్కర్లు పాల్గొన్నారు.

కూనవరం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మిడ్డేమీల్స్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కొమరం పెంటయ్య మాట్లాడుతూ అసంఘటితరంగ కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం ఆయా రంగాల నాయకులు మడెం అన్నపూర్ణ, లక్ష్మి ప్రసన్న, సైకం లలిత, శారద రేణుక, కుమారి పాల్గొన్నారు.



కూనవరంలో నిరసన

రాజవొమ్మంగి : స్థానిక ఎంపిడిఓ కార్యక్రమం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో లోకుల యాదగిరేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలు రంగాల కార్మికులు కె వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, అమ్మిరాజు, టి శ్రీను, చిన్ని రాంబాబు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



పెదబయలులో కార్మికుల నిరసన ర్యాలీ

మారేడుమిల్లి : సిఐటియూ ఆధ్వర్యాన అంగన్వాడీ ఆశా, ఇతర స్కీం వర్కర్లు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లీడర్స్ ఎన్ రత్నకుమారి డి ప్రసూన మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రుక్మిణమ్మ, దేవి, బేబీ, హైమావతి, సీతమ్మ పాల్గొన్నారు.

అడ్డతీగల : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి.నిర్మల, జి.సురేష్‌బాబు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పెద్దకాపు, అబ్బులు, లావరాజు, చంద్రశేఖర్, బి కన్నబాబు పాల్గొన్నారు.

సీలేరు : జికె.వీధి మండలం కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేసి డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు, పలు రంగాల నాయకులు ఎల్. సత్యవతి, ఎస్.అప్పలనరస, జి.దయ వెంకటేష్, మీనాక్షి, భోదేశ్వరి. ఎం. చంటిబాబు పాల్గొన్నారు.

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో అంగన్వాడీ, ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, మిడ్డేమీల్స్ కార్మికులు, వివోఏలు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.అప్పలనాయుడు మాట్లాడుతూ స్కీమ్ వర్కలపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. కార్యక్రమంలో పలు రంగాల నాయకులు ముత్యాలమ్మ అచ్చియమ్మ, సత్య, పూర్ణ, రమ్య, లత, వెంకటలక్ష్మి బంగారమ్మ, రాజేశ్వరి, దేవుడమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.



అనంతగిరిలో నిరసిస్తున్న కార్మికులు



విఆర్.పురంలో నిరసన ర్యాలీ



రాజవొమ్మంగిలో నిరసన నినాదాలు చేస్తున్న కార్మికులు



కొయ్యూరులో కార్మికుల నిరసన

మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ప్రజాశక్తి -పాడేరు: మన్యంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులపై దృషి సారించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఐటిడిఎ నుండి 16 పథకాలు అమలుకు, ట్రైకార్ రుణాలు, సబ్సిడీ పై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ఉదయం ప్రార్థన సమయంలో ఐదు నిమిషాలు గంజాయితో నష్టాలను వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయికి బానిసలైన వారి కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సైకాలజిస్ట్ సేవలు అందించాలని సూచించారు. కాఫీ, మిరియాలు, పసుపు, సుగంధ ద్రవ్యాల పంటలవైపు గిరి రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ముంచింగిపుట్టు మండలం కుమడ పంచాయతి కెందుగూడ పాఠశాల నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేసారని మంత్రి తెలిపారు. పక్కా భవనాలు లేని 408 పాఠశాలలు గుర్తించడం జరిగిందని, వాటి నిర్మాణానికి రూ .56 కోట్లతో అంచనాలు రూపొందించామన్నారు.అన్ని విద్యా సంస్థలలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన పాలు, గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించారు. ఆసుపత్రులలో మలేరియా, ఇతర మందులు సరిపడా ఉంచాలని, ఫీడర్ అంబులెన్స్‌లను వినియోగంలోకి తీసుకు రావాలని సూచించారు

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, గంజాయికి ప్రత్యామ్నాయ పంటల సాగుకు, గిరిజనుల జీవనోపాధి మెరుగుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసామని, శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మూడేళ్ళలో గంజాయి నియంత్రణకు ప్రత్యామ్నాయ పంటలను అందించడానికి రూ.144 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని చెప్పారు. 14,800 ఎకరాలలో వేరుశనగ, వలిసలు, రాజ్మా వ్యవసాయ పంటల సాగుకు, ఉద్యాన పంటల కింద డ్రాగన్ ఫ్రూట్, లిచ్చి, పైన్‌ఆపిల్, ఆవకాడో, తదితర పంటలను 18,660 ఎకరాలలో సాగు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు.సూక్ష్మ పరిశ్రమల ద్వారా 35 శాతం సబ్సిడీ తో రుణాలు మంజూరు చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, గంజాయి సాగు, కేసుల వివరాలను, పరివర్తన ద్వారా వారిలో తీసుకు వచ్చిన మార్పులను వివరించారు. పెదబయలు, చింతపల్లి, జి.మాడుగుల, జికె వీధి, అరకు, పాడేరు, హుకుంపేట తదితర తొమ్మిది మండలాలపై గంజాయి సాగు ప్రభావం ఉందని, గతంలో సుమారు 7,500 ఎకరాలలో పంట సాగు ఉండగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమం ద్వారా వారిలో మార్పులు తీసుకు రావడం జరిగిందన్నారు.తద్వారా గత ఏడాది గంజాయి సాగు 1,039 ఎకరాలకు పడిపోయిందని వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, జిసిసి ఎం.డి. సురేష్ కుమార్, డిఆర్ఓ బి.పద్మావతి, ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ డిడి కొండల రావు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానం మేలు

ప్రజాశక్తి - చింతపల్లి :ఇసుకను కూడా ఉచితంగా అందించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్ కొనియాడారు. ఆ పార్టీ అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్‌లతో కలిసి బుధవారం వారు మాట్లాడుతూ,గడచిన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం ఇసుక లభించకుండా చేసి భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారన్నారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి మేలు చేశామని చెప్పుతున్న వైసిపి వారిని నట్టేట ముంచిందన్నారు.సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వేగవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు

ప్రజాశక్తి-రంపచోడవరం : మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి బంధం శ్రీదేవి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఇందులో ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ శాఖల అధికారుల ప్రవేశ పెట్టిన ప్రగతి నివేదికలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పి.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు కె.బాలకృష్ణ, పి.కుమారి, మండలంలోని ఎంపిటిసి సభ్యులు, కోఆపరేషన్ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొండవాడలో గ్రామ సభ



గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటరమణ

ప్రజాశక్తి-మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం పాములేరు పంచాయతీ పరిధి కొండవాడ గ్రామంలో బుధవారం తహసీల్దార్ ఎ.వెంకట రమణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు వెంకటరమణ మాట్లాడుతూ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, జనన/మరణ ధ్రువీకరణ పత్రాలు, మ్యూటేషన్, రేషన్ కార్డు వంటి రెవెన్యూ సంబంధిత పత్రాలు పొందే విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. భూమి ఎక్కువ ఉందని రేషన్ కార్డు తీసివేశారంటూ గ్రామస్తులు తహశీల్దారు దరఖాస్తులు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సార్ల రమాదేవి, మాజీ ఎంపిటిసి సార్ల లింగారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ బాలాజీ, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బైక్ బోల్తా పడి మహిళ మృతి

- మరో ఇద్దరికి గాయాలు



మృతురాలు బోడెమ్మ

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం దారకొండ పంచాయతీ కమ్మరితోట వద్ద బుధవారం ద్విచక్ర వాహనం బోల్తా పడి ఒక మహిళ మృతి చెందగా, మరొక ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం...

గుర్తుతేడు పంచాయతీ చాపరాయ గ్రామానికి చెందిన పి.లక్ష్మిరెడ్డి, పి.బోడిరెడ్డి, ఆండాల బోడమ్మ ముగ్గురు దిగువ సీలేరు డొంకరాయిలో తమ బంధువుల ఇంటికి బైకుపై వెళ్లారు. బుధవారం తిరిగి ప్రయాణంలో తమ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దారకొండ పంచాయతీ కమ్మరతోట వద్దకు వచ్చేసరికి బైకు అదుపుతప్పి గోతిలో పడి బోల్తా కొట్టింది. దీంతో బైక్ వెనుక ఉన్న బోడెమ్మకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ధారకొండ పిహెచ్‌సికి తరలించి ప్రథమ చికిత్స చేశారు. పరిస్థితి విసమించడంతో మెరుగైన వైద్య సేవలు నిమిత్తం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు చేపడుతుండగా ఆమె మృతి చెందింది. గాయాలైన ఇద్దరికీ ప్రథమ చికిత్స చేశారు. వారికి ఎటువంటి ప్రాణహాని లేదు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-రంపచోడవరం :ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్‌లో భాగంగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్టు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం 110 మంది గర్భిణులకు ఉచితంగా స్కానింగ్, రక్త పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి గర్భిణుల్లో వచ్చే సమస్యలు, పాటించవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ప్రత్యేకంగా పర్సనల్ హైసేన్, న్యూట్రిషన్ గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆధార్ సర్వే

ప్రజాశక్తి- రాజవొమ్మంగి :మండలంలోని ఇంటింటా ఆధార్ సర్వేను సచివాలయ సిబ్బంది ముమ్మరంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరావు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ లేనివారిని గుర్తించి వారి పేర్లను సచివాలయ ఉద్యోగులు సేకరిస్తున్నారని తెలిపారు. సిబ్బంది తమ ఇళ్లకు వచ్చే క్రమంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ముమ్మరంగా ఆధార్ సర్వే

కాటూరులో వీధి లైట్ల ఏర్పాటు



ప్రజాశక్తి-కూనవరం : మండలంలోని కూటూరు గ్రామంలో సర్పంచ్ బొగ్గా వెంకమ్మ ఆధ్వర్యంలో బుధవారం వీధి లైట్లు ఏర్పాటు చేశారు. రానున్న వరదల సమయంలో ప్రజలు చీకట్లో ఇబ్బంది పడకుండా ముందస్తుగా ఈ లైట్లు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా సర్పంచ్ వెంకమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ నాగరాజు, రమేష్, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్న సర్పంచ్

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-తగరపువలస : స్థానికంగా ఉన్న ఒక ప్రయివేటు ఎరువుల దుకాణాన్ని రంపచోడవరం వ్యవసాయ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్‌కెవి చౌదరి, విశాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ ఆర్ రవిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అగ్రికల్చర్ ఇన్‌పుట్స్ నాణ్యతా ప్రమాణాలు, ధరల నియంత్రణ పర్యవేక్షణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారుల బృందం, దుకాణంలోని పలు డాక్యుమెంట్లతో పాటు అమ్మకానికి నిల్వ ఉంచిన సరుకుల పరిమాణము, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించారు.

నిబంధనలకు లోబడి వ్యవసాయ శాఖ సూచనల మేరకు రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు నిర్వహణ కచ్చితంగా చేపట్టాలని, ఎరువులు కొనుగోలు చేసేవారికి విధిగా సంతకాలతో కూడిన రశీదులు ఇవ్వాలని స్పష్టం చేశారు.ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల వ్యాపారం చేసే వారు సంబంధిత కంపెనీల నుంచి ఫారం,0, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు. తనిఖీల్లో భీమిలి మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివకోమలి, టెక్నికల్ వ్యవసాయశాఖ అధికారి పి శ్రీకాంత్ పాల్గొన్నారు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ఐటిడిఎ పిఒ అభిషేక్

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని పలు పాఠశాలల్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ మంగళవారం రాత్రి పెదగురువు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. బాలికలకు రాత్రి భోజనాలను వడ్డించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని పాఠశాల హెచ్‌ఎంను ఆదేశించారు. విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందిని సూచించారు. అనంతరం పిఒ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే సహించేది లేదన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలతో పాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల వ్యాధులను చూడాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రులకు తరలించాలని చిన్న చిన్న రోగాలకు పాఠశాలలోనే వైద్య పరీక్షలు చేయించేందుకు స్థానిక ప్రాథమిక వైద్యాధికారి సంప్రదించాలని సూచించారు. సమయ పాలనపై ఉపేక్షించేది లేదన్నారు. పాఠశాలల పరిసరాలను శుభ్రం చేస్తూ చెత్తా చెదారాలను దూరంగా వేయాలని తెలిపారు. ఈ గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ .కొండలరావు, ఏటిడబ్ల్యూ ఎల్.రజిని, హెచ్‌ఎం కొండమ్మ పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పిఒ

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ శ్రీభరత్ : ఉక్కు సిఎండి అతుల్‌భట్‌తో భేటి

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు టిడిపి కట్టుబడి ఉందని, దీనిపై మారుమాట లేదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ మార్గాని శ్రీభరత్ స్పష్టం చేశారు. కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి స్టీల్‌ప్లాంట్‌కు వస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ స్థితిగతులను అంచనా వేయటానికి ఉక్కు సిఎండి అతుల్‌భట్‌తోబుధవారం భేటీ అయ్యారు.పలు అంశాలపై సుమారు రెండు గంటల పాటు చర్చలు జరిపారు. అనంతరం ఉక్కు హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ముందుకు కొనసాగాలంటే కనీసం రూ.మూడు వేల కోట్లను కేంద్రప్రభుత్వం సహాయంగా అందించాలని కుమారస్వామిని అడగనున్నట్లు తెలిపారు. మిగులు భూములు అమ్మితే సుమారు రూ.వెయ్యి కోట్ల వరకు సమకూరే అవకాశం ఉందని ఎంపీ శ్రీభరత్‌కు సిఎండీ వివరించారు.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కావాలని ఉక్కు సిఎండిని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అడిగారు. దీనిపై స్పందిస్తూ, గర్భం, సారిపల్లి మైన్స్‌కు స్టీల్‌ప్లాంట్‌కు లీజ్‌కు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని సిఎండి కోరారు. అలాగే సమయానికి కార్మికుల జీతభత్యాలు చెల్లించేలా చూడాలని సిఎండిని ఎమ్మెల్యే పల్లా కోరారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను కాపాడటానికి మొదటి నుంచి టిడిపి కృషి చేస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్‌ప్లాంట్ అమ్మకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడంలో టిడిపి ముందుంటుందన్నారు ఎంపీ మార్గాని శ్రీభరత్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌పై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్త అవాస్తవమన్నారు. ప్రభుత్వరంగంలోనే స్టీల్‌ప్లాంట్‌ను కొనసాగించడంతోపాటు లాభాలబాట పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కేంద్రం నుంచి అవసరమైన నిధులు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, దీనికోసం కేంద్ర ఉక్కుమంత్రిని గురువారం కలిసి కోరనున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరిగేలా టిడిపి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కె ఎస్ ఎన్ రావు, వర్మాల శ్రీనివాసరావు, రామస్వామి, వైటీదాస్ పాల్గొన్నారు

12 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని వడ్డిప గ్రామ శివారులో రత్నంపేట వస్తున్న ఆటోని తనిఖీలు చేయగా 12 కేజీల గంజాయి పట్టుబడినట్లు కొత్తకోట సిఐ అప్పలనాయుడు తెలిపారు. ఈ కేసులో ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకున్నామన్నారు. ఎస్సై సురేష్ ఎంతో చాకచక్యంతో ఈ కేసును చేధించారన్నారు. పట్టుబడిన వ్యక్తుల్లో ముగ్గురు అల్లూరి జిల్లా చింతపల్లి, జీ.మాడుగుల మండలం చెందిన వారని, మిగిలిన ముగ్గురు బెంగుళూరు చెందిన వ్యక్తులని గుర్తించామన్నారు. బెంగళూరు చెందిన వ్యక్తులు చింతపల్లిలో గంజాయిని కొని తుని వెళ్లేందుకు ఆటో బుక్ చేసుకొని వెళుతుండగా మార్గమధ్యలో పోలీసులు పట్టుకోవడం జరిగిందని ఆయన వివరించారు.